### శక్తిమంతమైన దేశాలు

2025 సంవత్సరానికి ప్రపంచంలో శక్తిమంతమైన దేశాల జాబితాను ఫోర్బ్స్ ఫిబ్రవరి 1న విడుదల చేసింది. ఈ జాబితాలో అమెరికా మొదటి స్థానంలో నిలిచింది. చైనా 2, రష్యా 3, యూకే 4, జర్మనీ 5, దక్షిణ కొరియా 6, ఫ్రాన్స్ 7, జపాన్ 8, సౌదీ అరేబియా 9, ఇజ్రాయెల్ 10, యూఏఈ 11వ స్థానాల్లో ఉన్నాయి. భారతదేశం 12వ స్థానంలో నిలిచింది. 89 దేశాలతో రూపొందించిన ఈ జాబితాలో స్లొవేనియా 88, ఎస్తోనియా 89వ స్థానాల్లో నిలిచాయి.

nipuna
Every Wednesday Free Supplement
03.
26 ఫిబ్రవరి 2025
పేజీలు 8

# ఎన్నో కాలేజీలు.. ఏది ఎంచుకుంటే మేలు!

**నేషనల్ ఎంట్రన్స్ టెస్ట్ జేఈఈ మెయిన్స్ లేదా రాష్ట్ర స్థాయి ఎంట్రన్స్ పరీక్షలు Eapcet కాకుండా విద్యార్థులకు ఎన్నో ఇంజినీరింగ్ అవకాశాలున్నాయి. విద్యార్థులు మొదటి పరీక్షలే కాకుండా ఇతర ఆప్షన్స్ కూడా కొన్ని పెట్టుకుంటే అనవసరంగా ఎక్కువ ఒత్తిడికి గురి కాకుండా ధైర్యంగా ఉండవచ్చు. అటువంటి కాలేజీలు ఎంచుకున్నప్పుడు వాటి ర్యాంకింగ్స్, అక్కడి కోర్సులు, ఫీజులు, జియోగ్రాఫికల్ లొకేషన్ వంటివి దృష్టిలో పెట్టుకొని వాటికి సంబంధించిన అప్లికేషన్స్ సకాలంలో పూర్తి చేసి, పరీక్షలు రాసి, కౌన్సెలింగ్ ప్రక్రియలో పాల్గొనాలి. అలాంటి కొన్ని కాలేజీల గురించి తెలుసుకుందాం.**

## ప్రైవేట్ ఇంజినీరింగ్ యూనివర్సిటీలు



## శాస్త్ర యూనివర్సిటీ



- శాస్త్ర యూనివర్సిటీ తమిళనాడులో ఉన్న క్యాంపస్‌లో UG/PG బ్యాచిలర్స్ ఆఫ్ ఆర్ట్స్, బీబీఏ, ఇంజినీరింగ్, లా కోర్సులు అందిస్తున్నారు. ఇంజినీరింగ్‌లో అనేక కోర్సులు తంజావూర్‌లో, కంప్యూటర్స్ అండ్ ఎలక్ట్రానిక్స్ సంబంధించినవి కుంభకోణంలో ఆఫర్ చేస్తున్నారు. తంజావూర్‌లో కంప్యూటర్స్, ఏరోస్పేస్, ఎలక్ట్రానిక్స్, మెకానికల్, మెకాట్రానిక్స్, సివిల్, కెమికల్, బయో ఇంజినీరింగ్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీకి సంబందించిన వివిధ బ్రాంచీలున్నాయి. ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్, మెషిన్ లెర్నింగ్, సైబర్ సెక్యూరిటీ, రోబోటిక్స్, నానో టెక్నాలజీ వంటి స్పెషలైజేషన్‌లు కూడా ఉన్నాయి.
- శాస్త్ర యూనివర్సిటీ విద్యార్థులు గ్రాడ్యుయేషన్ పూర్తయిన తర్వాత క్యాంపస్ లేదా హయ్యర్ ఎడ్యుకేషన్ దిశగా వెళ్లే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి.
- సెమిస్టర్ ట్యూషన్ ఫీజు రూ. 85,000. సుమారు 8 సెమిస్టర్లలో ఇంజినీరింగ్ పూర్తవుతుంది. ప్రతి సంవత్సరం 5% ఫీజు పెరిగే అవకాశం ఉంది. హాస్టల్ ఫీజు రూ. 16,000 నుంచి రూ. 30, 000 మధ్యలో ఎంచుకున్న రూంను బట్టి ఉంటుంది. హాస్టల్ తంజావూర్ క్యాంపస్‌లో ఉంది. కుంభకోణం, చెన్నైలో ప్రైవేట్ ఫెసిలిటీస్ ఉన్నాయి. మెస్ ఫీజు నెలకు సుమారు రూ. 4000.
- అడ్మిషన్స్‌కు స్ట్రీమ్ 1- జేఈఈ మెయిన్స్, ఇంటర్ లేదా 12వ తరగతి స్కోర్‌ను బట్టి రెండూ కలిపి 50% సీట్లు, స్ట్రీమ్ 2- ఇంటర్ 12వ తరగతి మార్కులను బట్టి 50% సీట్లు ఉంటాయి.
- 19 సంవత్సరాల్లోపు విద్యార్థులు అడ్మిషన్స్‌కు అర్హులు.
- అప్లికేషన్స్ ఏప్రిల్‌లో మొదలవుతాయి.

**వెబ్‌సైట్:** www.sastra.edu

## SRM ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ



- ఈ ఇన్‌స్టిట్యూషన్ దేశంలో ముఖ్యమైన కాలేజీల్లో ఒకటి. కొన్ని దశాబ్దాలుగా ఎందరో విద్యార్థులను తీర్చిదిద్దింది. ఇంజినీరింగ్, మేనేజ్‌మెంట్, లా, అగ్రికల్చరల్ సైన్స్, హోటల్ మేనేజ్‌మెంట్, మెడికల్ అండ్ హెల్త్ సైన్స్ వంటి అనేక కోర్సులు అందజేస్తుంది. ఈ కాలేజీ క్యాంపస్‌లు చెన్నై, తిరుచిరాపల్లి, ఢిల్లీ NCRలో ఉన్నాయి.
- 5100+ పైగా ప్లేస్‌మెంట్స్ లభించాయి. దీనికి 1100కు పైగా కంపెనీలతో ఈ ప్రక్రియ నడిచింది. అలాగే ఎన్నో రీసెర్చ్ పబ్లికేషన్స్ కూడా చేశారు. మోర్గాన్ స్టాన్లీ, అడోబ్, అమెజాన్ వంటి పెద్ద కంపెనీలెన్నో ప్లేస్‌మెంట్స్ అందిస్తున్నాయి. ఈ కాలేజీలో టెక్నికల్ నాలెడ్జ్‌తో పాటు సాఫ్ట్ స్కిల్స్ ట్రైనింగ్ కూడా ఇస్తున్నారు. అదేవిధంగా ఎక్స్‌ట్రా కరిక్యులర్ యాక్టివిటీస్‌లో పాల్గొనే అవకాశం కూడా ఉంది.
- 2025 అడ్మిషన్ల ప్రక్రియ ప్రారంభమైంది.
- ఈ కాలేజీలో అడ్మిషన్ పొందాలంటే SRM JEEE అడ్మిషన్ పరీక్ష రాయాలి. అండర్ గ్రాడ్యుయేట్ పరీక్షలు మూడు ఫేజ్‌లలో జరుగుతాయి. ఫేజ్-1 అప్లికేషన్ డెడ్‌లైన్ ఏప్రిల్ 16, పరీక్ష ఏప్రిల్ 22-27 మధ్యలో ఉంటుంది. ఫేజ్-2 అప్లికేషన్ డెడ్‌లైన్ జూన్ 6, పరీక్ష 12-17 జూన్ మధ్యలో ఉంటుంది. ఫేజ్-3 అప్లికేషన్ డెడ్‌లైన్ జూన్ 30, పరీక్ష జూలై 4-5 ఉంటుంది.
- **పరీక్ష ప్యాటర్న్:** ఇది ఆన్‌లైన్ పరీక్ష. మొత్తం 130 ప్రశ్నలుంటాయి. దీనిలో ఫిజిక్స్ 35, కెమిస్ట్రీ 35, మ్యాథమెటిక్స్/బయాలజీ- 40, ఇంగ్లిష్, ఆప్టిట్యూడ్- 20 వస్తాయి. నెగెటివ్ మార్కింగ్ లేదు. సమయం 2.30 గంటలు.
- చాలా కోర్సులకు మినిమం అగ్రిగేట్ 60 % మ్యాథమెటిక్స్, ఫిజిక్స్, కెమిస్ట్రీలో ఉండాలి.
- ఎంచుకున్న ప్రోగ్రాం, క్యాంపస్‌ను బట్టి ఫీజు ఉంటుంది. అది ఏడాదికి రూ. 1.75 లక్షల నుంచి రూ. 4.75 లక్షల వరకు ఉంటుంది. హాస్టల్ సౌకర్యం ఉంది. ఎంచుకున్న రూమ్‌ని బట్టి దాని ఫీజు ఉంటుంది.

**ఫిజిక్స్:** Units and Measurement, Laws of Motion, Work, Energy and Power, Gravitation, Mechanics of Solids and Fluids Gravitation, Electro Statics, Current Electricity, Magnetism and Magnetic effects of current, Electromagnetic Induction, Alternating Currents and Electromagnetic Waves , Optics, Dual Nature of Radiation and Matter & Atomic Physics , Electronic Devices, Nuclear Physics etc.

**కెమిస్ట్రీ:** Solutions, Electro Chemistry, Chemical Kinetics, Surface Chemistry, P block elements, d and f block elements, Coordination compounds, Haloalkanes and Haloarenes, Alcohols, Phenols and Ethers, Aldehydes, Ketones and Carboxylic Acids, Bio molecules, Organic compounds containing N etc.

**మ్యాథమెటిక్స్:** Sets, Relations and Functions, Complex Numbers and Quadratic Equations, Matrices, Determinants and their applications, Permutations and Combinations: Algebra, Differential Calculus and its applications, Applications of Differential Calculus: Integral Calculus and its applications, Straightlines, Circles, Conic Sections, 3D geometry, Vector Algebra, Statistics, Trigonometry etc.

- **సిలబస్ ప్యాటర్న్** https://webstor.srmist.edu.in/web_assets/downloads/2025/srmjeee-syllabus.pdf లో చూడవచ్చు.
- స్కాలర్‌షిప్ అవకాశాలు ఎన్నో ఉన్నాయి. అవి ఫౌండర్, మెరిట్ ఆధారిత స్కాలర్‌షిప్, ఎంప్లాయ్ పిల్లల కోసం, పూర్వ విద్యార్థుల స్కాలర్‌షిప్, సోషల్ ఎకనామిక్ స్టేటస్ ఆధారంగా స్కాలర్‌షిప్, ఉన్నత భారత్ అభియాన్, డిఫెన్స్ స్కాలర్‌షిప్, పెర్ఫార్మెన్స్ బేస్డ్ ఇలా ఎన్నో ఉన్నాయి.

**వెబ్‌సైట్:** https://www.srmist.edu.in

## కళింగ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇండస్ట్రియల్ టెక్నాలజీ

- ఇంజినీరింగ్, లా, డిజైన్, ఫ్యాషన్ టెక్నాలజీ, ఫిలిం, ఫార్మా, మేనేజ్‌మెంట్ వంటి అనేక డిగ్రీలు అందిస్తుంది. 200 పైగా ప్రోగ్రామ్‌లు, 3000 మంది ఫ్యాకల్టీ కలిగి సుమారు 40,000 వేల మంది విద్యార్థులకు విద్యనందిస్తుంది. ఒడిశాలోని భువనేశ్వర్‌లో క్యాంపస్‌లు ఉన్నాయి.
- ఇంజినీరింగ్ బీటెక్‌లో సివిల్, కన్‌స్ట్రక్షన్, మెకానికల్, ఏరోస్పేస్, మెకాట్రానిక్స్, ఎలక్ట్రానిక్స్, ఎలక్ట్రికల్, కంప్యూటర్స్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, కెమికల్‌కు సంబంధించి అనేక కోర్సులున్నాయి.
- క్యాంపస్ ప్లేస్‌మెంట్ అవకాశం ఉంది. యావరేజ్ ప్యాకేజీ రూ. 8 లక్షలు. 400కు పైగా రిక్రూటర్లు సెలక్షన్స్‌కు వస్తాయి.



- అడ్మిషన్స్ కోసం kiitee ఆన్‌లైన్ పరీక్ష రాయాలి. మూడు ఫేజ్‌ల అప్లికేషన్స్ మొదలయ్యాయి.
- మొదటి డెడ్‌లైన్ ఏప్రిల్ 8, పరీక్ష ఏప్రిల్ 16-20 మధ్య. రెండో డెడ్‌లైన్ జూన్ 8, పరీక్ష 14-18 జూన్ మధ్య. మూడో డెడ్‌లైన్ జూన్ 30, పరీక్ష జూలై 6-8 మధ్య.
- విద్యార్థులకు మెరిట్ స్కాలర్‌షిప్, టీచింగ్ అసిస్టెంట్‌షిప్, ఇతర ఫైనాన్షియల్ సపోర్ట్ ఉన్నాయి.
- పరీక్ష సిలబస్ తెలంగాణ ఇంటర్ మ్యాథమెటిక్స్, ఫిజిక్స్, కెమిస్ట్రీకి అనుగుణంగానే ఉంటుంది.
- పరీక్ష ప్యాటర్న్- మ్యాథమెటిక్స్ (40), ఫిజిక్స్ (40), కెమిస్ట్రీ (40) పరీక్షలో వస్తాయి. సమయం 150 నిమిషాలు. నెగెటివ్ మార్కింగ్ ఉంది.

**సిలబస్:** https://kiitee.kiit.ac.in/ brochure

**వెబ్‌సైట్:** https://kiit.ac.in

Sirisha Reddy
Director - Academics
Gyanville Academy
+91 7386660269
www.gyanville.in



### జీఏటీ-బీ 2025

**పోస్ట్ గ్రాడ్యుయేట్ బయోటెక్నాలజీ విభాగాల్లో ప్రవేశాల కోసం నిర్వహించే గ్రాడ్యుయేట్ ఆప్టిట్యూడ్ టెస్ట్-బయోటెక్నాలజీ (జీఏటీ-బీ) 2025 నోటిఫికేషన్‌ను ఎన్‌టీఏ విడుదల చేసింది.**

- **పరీక్ష పేరు:** గ్రాడ్యుయేట్ ఆప్టిట్యూడ్ టెస్ట్ - బయోటెక్నాలజీ (జీఏటీ -బీ)- 2025
- **ప్రవేశాలు కల్పించే కోర్సులు:** డీబీటీ అనుమతించిన పీజీ ప్రోగ్రామ్స్- బయోటెక్నాలజీ, ఎమ్మెస్సీ బయోటెక్నాలజీ, అనుబంధ సబ్జెక్టులు, ఎంటెక్ బయోటెక్నాలజీ, అనుబంధ ఏరియాలు, ఎమ్మెస్సీ అగ్రికల్చరల్ బయోటెక్నాలజీ, ఎంవీఎస్సీ యానిమల్ బయోటెక్నాలజీ తదితరాలు
- **అర్హతలు:** కనీసం 55 శాతం మార్కులతో సంబంధిత విభాగంలో బీఎస్సీ, ఎంబీబీఎస్, బీడీఎస్ ఉత్తీర్ణులై ఉండాలి.
- **పరీక్ష విధానం:** కంప్యూటర్ బేస్డ్ టెస్ట్ నిర్వహిస్తారు.
- ప్రశ్నలు మల్టిపుల్ చాయిస్ విధానంలో ఉంటాయి
- పరీక్షలో రెండు సెక్షన్లు ఉంటాయి. సెక్షన్ ఏ - 60, సెక్షన్ బీ 100 మార్కులకు ఉంటుంది.
- మొత్తం 120 ప్రశ్నలు, 240 మార్కులు.
- పరీక్ష కాలవ్యవధి మూడు గంటలు.
- ప్రశ్నపత్రం ఇంగ్లిష్‌లో ఉంటుంది
- నెగెటివ్ మార్కింగ్ విధానం ఉంది

**ముఖ్యతేదీలు**

**దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో

**చివరితేదీ:** మార్చి 3

**వెబ్‌సైట్:** https://exams.nta.ac.in/DBT

### ఎన్ఐఆర్‌టీలో...

**ఐసీఎంఆర్-నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ రీసెర్చ్ ఇన్ ట్యూబర్‌క్యులోసిస్‌లో కింది ఖాళీల భర్తీకి ప్రకటన విడుదలైంది.**

- **మొత్తం ఖాళీలు:** 16
- **పోస్టులు:** అసిస్టెంట్, యూడీసీ, ఎల్‌డీసీ
- **దరఖాస్తు:** వెబ్‌సైట్‌లో
- **వెబ్‌సైట్:** https://icmr.gov.in